

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం పెద్ద తండాలో ఓటు హక్కును వినియోగించుకుంటున్న మంత్రి సత్యవతిరాథోడ్



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో కంకరబోర్డు స్కూల్‌లో ఓటు వేసిన అనంతరం సింబల్‌ను చూపుతున్న ఎంపీ కవిత



జిల్లా కేంద్రంలోని కంకరబోర్డు స్కూల్‌లో ఓటు వేసిన అనంతరం సింబల్‌ను చూపుతున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు



మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో కంకరబోర్డు స్కూల్‌లో ఓటు వేసి సింబల్‌ను చూపుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్



చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లిలో ఓటు వేసిన అనంతరం సింబల్‌ను చూపిస్తున్న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



పాత డీఈవో కార్యాలయంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు ప్రజలతో కలిసి లైన్‌లో నిలబడిన కలెక్టర్ శశాంక



జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఓటు వేసేందుకు లైన్‌లో నిలబడిన ఎస్పీ సంగ్రామ్ సింగ్



కురవి : మహిళా ఓటర్లకు హారతులు ఇచ్చి స్వాగతం పలుకున్న సిబ్బంది




కురవి: ఓటు వేసిన వృద్ధురాలు

# పాలకుర్తిలో గెలుపు నాదే..

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

దేవరుప్పుల, నవంబర్ 30: పాలకుర్తిలో మళ్లీ తానే గెలవబోతున్నానని, కాకుంటే అనుకున్నంత మెజారిటీ రాదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని సర్పంచ్ రమాదేవి ఇంటి ఆవరణలో గురువారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, ఇంటింటికీ అందిన సంక్షేమ ఫలాలు తనకు భారీ మెజారిటీ ఇస్తాయని భావించినా, అందుకు తగ్గ మెజారిటీ రాదన్నారు. బీఆర్‌ఎస్‌లో ఉన్న కొందరు నాయకులు పార్టీ మారడంతో కొంత నష్టం జరిగిందని, ప్రజలు తన వెంట ఉండడంతోనే విజయం సాధిస్తున్నానని ఎర్రబెల్లి తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధితోపాటు తనను నమ్ముకున్న కార్యకర్తలకు సేవ చేసేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలకు ఓటర్లు కొందరు అటువైపు మొగ్గు చూపడంతో మెజారిటీ తగ్గుతుందన్నారు.



దేవరుప్పలలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి

# ఓటేసిన ప్రముఖులు

అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ గురువారం జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. పలువురు ప్రముఖులు ప్రజలతో కలిసి బాధ్యతగా లైన్‌లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కురవి మండలం పెద్దతండాలో మంత్రి సత్యవతిరాథోడ్, మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని కంకరబోర్డ్ స్కూల్‌లో ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లిలో బీఆర్‌ఎస్ డోర్నకల్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాత డీఈవో కార్యాలయంలో పోలింగ్ కేంద్రంలో కలెక్టర్ శశాంక, జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఓటు వేశారు.



బయ్యారం : ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధురాలు, మనుమరాలు